ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.02.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025-26 వార్షిక బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సుమారు 1.08 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు.
2. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య వెనుక - బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఆ పార్టీ అగ్ర నాయకత్వం ప్రమేయం ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆరోపించారు.
3. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ రౌండ్ దరఖాస్తుల స్వీకరణ దేశ వ్యాప్తంగా ప్రారంభం అయింది.
4. భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను పరిరక్షించడంలో గిరిజనులు కీలకపాత్ర పోషించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కొనియాడారు.

**BANDI SANJAY:**

2025-26 వార్షిక బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం 1.08 లక్షల కోట్ల రూపాయలకు పైగా కేటాయించిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంజయ్... బడ్జెట్ లో గత ఏడాది కంటే 10 శాతం ఎక్కువ నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రానికి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు.

**సౌండ్ బైట్ ... బండి సంజయ్**

ఆరు హామీలను అమలు చేయడంలో విఫలమై , ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపులపై బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీకి బండి సంజయ్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ నేతలు ప్రధాన మంత్రి నరేంద్రమోదీని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని , బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య కేటాయింపుల్లో పక్షపాత వైఖరి లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుపై కోర్టులో కేసు వేసిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై అడిగిన ప్రశ్నకు సంజయ్ స్పందిస్తూ , సమగ్ర విచారణ జరగాలని అన్నారు.

**MSM/MSL**

**KOMATIREDDY:**

కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తిని దారుణంగా హత్య చేయడం వెనుక బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆ పార్టీ అగ్రనాయకత్వం హస్తం ఉందని రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటరెడ్డి... సత్వర న్యాయం జరిగేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. భూపాలపల్లి పట్టణ కేంద్రంలో నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ - సరళ భర్త రాజలింగమూర్తిని హత్య చేసిన సంగతి తెలిసిందే.

**PTC, HYD**

**జీవ వైవిధ్యం:**

జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ యువతకు పిలుపు నిచ్చారు. పర్యావరణం , నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల జాతీయ యువజన సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ ,

పరిశోధన, అధ్యయన రంగాల కృషికి ఈ సదస్సు తోడ్పాటు అందిస్తుంద న్నారు. రాష్ట్రంలో అడవులు, పచ్చిక బయళ్ళు, తడి నేలలు లాంటి సహజ జీవావరణాలున్నాయనీ చెబుతూ , జీవవైవిధ్యం - పర్యావరణ సమతుల్యతను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత ని అందుకు సమిష్టి కృషి జరగాలనీ పేర్కొన్నారు.

MSL

**ECLECTROCUTED:**

ఈరోజు నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం , సాతాపూర్ గ్రామంలో విద్యుదాఘాతంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు . బాధితులు వ్యవసాయ పనుల నిమిత్తం బోధన్ మండలం , పెగడపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడి పొలంలో అడవి పందులను పట్టుకునేందుకు వేటగాళ్ళు అమర్చిన విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

**PTC, KR**

**GHMC:**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను సమస్యల పరిష్కారానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - అన్ని సర్కిల్ కార్యాలయాల్లో మార్చి 29 వరకు ప్రతి శనివారం "ఆస్తిపన్ను పరిష్కారం" నిర్వహి స్తుంది. కేసు పరిష్కారాలు , IGRS సమస్యలు, స్వీయ-అసెస్‌మెంట్, ఇతర పన్ను సంబంధిత విషయాలు పరిష్కరి స్తారని - GHMC ఒక ప్రకటనలో తెలిపింది.

**PN**

**PM-ఇంటర్న్‌షిప్:**

ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ రౌండ్ దరఖాస్తుల స్వీకరణ దేశ వ్యాప్తంగా ప్రారంభం అయింది. మొదటి రౌండ్‌లో ఆరు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చిన తరువాత , రెండవ దశలో దేశ వ్యాప్తంగా అగ్రశ్రేణి కంపెనీలలో లక్షకు పైగా ఇంటర్న్ షిప్ అవకాశాలను

అందించనుంది. చమురు , గ్యాస్, ఇంధనం , బ్యాంకింగ్ , ఫైనాన్షియల్ సర్వీసెస్ , ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ, ఆటోమోటివ్ తో సహా అనేక రంగాల్లో 300 కంటే ఎక్కువ కంపెనీల్లో యువతకు ఉపాధిని మెరుగుపరచడానికి ఇంటర్న్ షిప్ అవకాశాలు ఉన్నాయని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండవ రౌండ్‌లో , ప్రతి దరఖాస్తుదారు గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు.

NSD

**KISHAN REDDY**

హైదరాబాద్, రవీంద్రభారతిలో ఈరోజు జరిగిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ భండారీ హోమంలో కేంద్ర మంత్రి , రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సమాజ అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంత్ సేవాలాల్ మహరాజ్‌కు మంత్రి నివాళులర్పించారు. భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను పరిరక్షించడంలో గిరిజనులు కీలకపాత్ర పోషించారని , విదేశీ దండయాత్రలను ధైర్యంగా ఎదిరించారని కిషన్‌రెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం నేటికీ ఆచరణీయమని మంత్రి చెప్పారు . ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి బంజారాలు , గిరిజనుల అభివృద్ధి , సంక్షేమం కోసం కృషి చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

**MID-DAY**

**వనపర్తి జిల్లా - సౌండ్ బైట్**

కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించేందుకు ముద్రా, పీఎంఈజీపీ పథకాల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాల పరిమితిని 10 కోట్ల నుండి 20 కోట్లు పెంచడం హర్షించదగ్గ విషయమని వనపర్తి జిల్లా, జగత్ పల్లికి చెందిన కృపానంద్ గౌడ్ ఆకాశవాణితో అన్నారు...

**సౌండ్ బైట్ ... గౌడ్**

**పిటిసి, వనపర్తి**

**పుట్టగొడుగులు వ్యవసాయం**

మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, తునికి గ్రామానికి చెందిన సాయి చరణ్ - 2022లో లండన్ లో ఎమ్మెస్ చదివి 2024లో తన సొంత గ్రామానికి తిరిగి వచ్చి సొంతంగా బిజినెస్ చేయాలన్న ఆలోచనతో - మిల్కీ పుట్టగొడుగుల పరిశ్రమను స్థాపించారు. పిల్లలకు, పెద్దలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ రంగంలోకి వచ్చినట్లు ఆకాశవాణికి తెలుపుతూ...

**సౌండ్ బైట్ ... సాయి చరణ్**

**పిటిసి మెదక్**

**నల్లగొండ కలెక్టర్**

మహాశివరాత్రి సందర్భంగా నల్లగొండ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలన్నింటిలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మీనాక్షి అగస్తేశ్వర స్వామి వారి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారని అందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే చెరువుగట్టు , పానగల్ ఛాయా, పచ్చల సోమేశ్వరాలయాలలో కూడా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని అన్నారు.

పిటిసి, నల్గొండ

**ఉత్తర్వులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 25 నుండి 27వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ఉత్సవ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ నేతలకు చోటు కల్పించారు.

పిటిసి, సిరిసిల్ల

**SAND MINING:**

రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వకాలు , రవాణాపై - రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ నగర పోలీసులు ఈనెల 14 నుంచి ఆరు రోజుల పాటు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. పోలీసులు నగర వ్యాప్తంగా అక్రమ ఇసుక తవ్వకాలు , రవాణాకు సంబంధించి 26 కేసులు నమోదు చేసి, ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు . 57 మంది వ్యక్తులను అరెస్టు చేశారు . అక్రమంగా రవాణా చేసిన 1,196 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు లు ఒక ప్రకటనలో తెలిపారు.

**PN**

**ర్యాలీ**

పరిసరాల స్వచ్చతపై అవగాహన కల్పించే ప్రయత్నంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా సీనియర్ మేనేజర్ కే ఎన్ కే ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పని ప్రదేశాలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాక , ఇతర పరిసరాల శుభ్రత , స్వచ్చత గణనీయంగా మెరుగుపడిందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు స్వచ్ఛ భారత్ నినాదాలతో కలక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి స్థానికుల్లో అవగాహన కల్పించారు.

పిటిసి, నల్గొండ

**రామగుండం పోలీస్ కమిషనర్**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తర లిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పలు ఇసుక క్వారీలని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వాహనాల పే బిల్స్ , లోడ్ పరిమితి ని పరిశీలించారు. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

పీటీసీ, పెద్దపల్లి

**శిక్షణ - హన్మకొండ**

మహిళా సమాఖ్యల ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శిక్షణ అందించడానికి కల్పించాల్సిన సౌకర్యాలు , భవన పరిస్థితులపై అధికారులతో చర్చించారు. మహిళా సమాఖ్య ప్రతినిధులు - ఇప్పటి వరకు చేస్తున్న ఉత్పాదనలు, వాటి మార్కెటింగ్ సౌకర్యాలు , బ్రాండింగ్ తదితర అంశాలపై కలెక్టర్ కు వివరించారు.

పిటిసి, హన్మకొండ

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 20th FEB, 2025**
**SDP:HR (Released at 16:46) PAGE NO: 01**

**KISHAN REDDY:** Union Minister and State BJP President G Kishan Reddy participated in the Bhog Bhandari Homam as part of the 286th birth anniversary celebrations of Sant Sri Sevalal Maharaj held at Rabindra Bharati today. Extending his greetings on this occasion, the Union Minister paid tribute to Sant Sevalal Maharaj who dedicated his life to uplifting and awakening the tribal community. He lauded the crucial role played by Tribals in preserving Indian culture and traditions and have valiantly resisted foreign invasions. He highlighted the significant contributions of the tribal community, emphasising their deep connection with nature and their commitment to its protection. However, over a period of time, due to foreign conspiracies, the Banjara community faced challenges such as displacement and religious conversions. He stressed that the path shown by Sant Sevalal Maharaj remains highly relevant today and added Sant Sevalal Maharaj advocated for the empowerment of Banjaras through education, unity, and righteousness. The Minister also said Central Government, under the leadership of Prime Minister Narendra Modi, has been working for the development and welfare of Banjaras and tribals since 2014. MIDDAY 16

**SAND MINING:** The State government has intensified its crackdown on illegal sand mining and transportation across the State. Acting on the directives of Chief Minister Revanth Reddy, the Hyderabad City Police, conducted a special operation for six days from 14th of this month, targeting illegal sand transportation. During this period, the Hyderabad City Police registered 26 cases related to illegal sand extraction and transportation across the city. As part of the operation, authorities seized eight vehicles, arrested 57 individuals, and confiscated 1,196 tonnes of illegally transported sand, a police statement said. The Hyderabad City Police reaffirmed their commitment to maintaining law and order, vowing to take strict action against illegal activities. PN 10

**ELECTROCUTED:** Three members of a family were electrocuted in Satapur village, Renjal Mandal, Nizamabad district today. According to police, the victims had gone to Pegadapalli village in Bodhan Mandal for agricultural work. The victims accidentally came into contact with live electric wires in the field fixed to trap wild boars and were electrocuted. Hunters had installed. A case has been registered, and an investigation is underway. PTC/KR 6



**GHMC:** The Greater Hyderabad Municipal Corporation will conduct 'Property Tax Parishkaram' every Saturday till March 29 at all its circle offices, in order to resolve long-pending property tax issues. The grievance redressal programme will be held between 10 a.m. and 1 p.m and issues like tax, revision petitions (RPs), corrections in property tax assessments, payments via bill collectors / RTGS, clearing online arrears, court case resolutions, IGRS issues, self-assessment, and other tax-related matters will be addressed, a statement from GHMC informed.PN7

**BANDI SANJAY:** Union Minister of state for Home Bandi Sanjay Kumar today said the Centre has allocated over 1.08 lakh crore rupees in the 2025-26 annual budget to Telangana. Addressing a media conference in Hyderabad said the allocation is more than 10 per cent that of made during last year. He brushed a side the allegations levelled by the Congress and BRS that no allocations were made in the budget for the State. He alleged that the congress is trying to divert the public attention from its failure in implementing six guarantees. He also challenged the Congress party for a public debate over the budget allocations. He alleged that the Congress leaders are trying to defame Prime Minister Narendra Modi and ruled out any partisan attitude in allocations among the States in the Budget. Responding to a question over a murder of social activists Rajalingamurty who filed a case in

the court against former Chief Minister Chandrasekhar Rao, Sanjay said a detailed enquiry should be held. MSM/MSL 13

**KOMATIREDDY:** State Roads and Buildings Minister Komatireddy Venkata Reddy has accused that BRS party former MLA Gandra Venkataramana Reddy and BRS top leadership were behind brutal murder of social activist Rajalinga Murthy as he exposed BRS's alleged 'corruption' in Kaleshwaram project. Addressing a press conference in Hyderabad, Venkatareddy said the government has taken up the issue and the culprits would be brought to book. He also wanted the establishment of a fast-track court to ensure swift justice. It may be recalled Rajalingamurty, husband of former Municipal councillor Sarala, was stabbed to death in the heart of Bhupalapally town in Jayashankar Bhupalapally district yesterday night after being chased by unknown people. PTC/HYD 10



**SC:** The Telangana Assembly will hold special sessions from March 1 for five days. The State government plans to introduce three key bills during the session, with a major focus on Scheduled Caste (SC) categorization and Backward Class (BC) reservations. As part of its commitment to BC welfare, the government is set to propose bills granting 42% reservations for BCs in political, educational, and employment sectors. The Assembly will conduct detailed discussions before giving legal approval to these bills. PN 7

**PM-INTERNSHIP:** Prime Minister Internship Scheme (PMIS) has once again opened for applications with the launch of round two of the pilot phase. After more than six lakh applications in round one, the second round offers more than one lakh internship opportunities in top companies across the country. Union Corporate Affairs Ministry said, more than 300 companies across sectors including Oil, Gas and Energy, Banking and Financial Services, Travel and Hospitality, Automotive and many more have offered internship opportunities to the youth to enhance their employability. In round two, each applicant can apply to up to three internships application. NSD 9

**OWAISI –SAND:** A delegation of construction material suppliers from the Hyderabad city met with Hyderabad MIM MP Asaduddin Owaisi today and complained about alleged harassment of police and raids. The construction material suppliers alleged the police teams were conducting raids on their premises on pretext of illegal sand dumping and sale. They alleged that despite having waybills the police were stopping and seizing small vehicles transporting sand to

construction sites in the city. Meanwhile, Asaduddin Owaisi spoke to Chief Secretary Santhi Kumari and requested her to instruct Police commissioners of Hyderabad, Rachakonda and Cyberabad on the subject. PN 9

**OTT ADVISORY:** The Information and Broadcasting Ministry has issued an advisory for online curated content publishers (OTT platforms) and self-regulatory Bodies of OTT platforms. The advisory was issued to ensure strict adherence to India's laws and the Code of Ethics prescribed in the Information Technology Rules, 2021. This advisory came after the Ministry received references from the Members of Parliament, representations from statutory organizations and public grievances regarding alleged spread of obscene, pornographic and vulgar content published by certain publishers of OTT platforms and Social Media. NSD 8



**CHIEF ADVISER:** Chief Economic Adviser Dr. V. Anantha Nageswaran's term has been extended by two years till March 2027. The Ministry of Finance issued an office order in this regard today. Dr. V. Anantha Nageswaran assumed charge as the Chief Economic Adviser in January 2022.

**HEADLINES**

1. Union Minister Bandi Sanjay Kumar says the Centre allocated over 1.08 lakh crore rupees in the 2025-26 annual budget to Telangana.
2. State Roads and Buildings Minister Komatireddy Venkata Reddy accuse BRS party former MLA Gandra Venkataramana Reddy and BRS top leadership behind killing of social activist Rajalinga Murthy.
3. Prime Minister Internship Scheme (PMIS) opens for applications with the launch of round two of the pilot phase.
4. Union Minister Kishan Reddy lauds crucial role played by Tribals in preserving Indian culture and traditions and valiantly resisting foreign invasions.

**ORDER**

BANDI – KOMATIREDDY – PM INTERNSHIP - SC – OTT ADVISORY – CHIEF ADVISOR

**BREAK**

SAND MINING – OWAISIS SAND – KISHAN REDDY - ELECTROCUTED - GHMC - OTHER ITEMS IF ANY…